RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 192 | జూన్ 26, 2025 | వెల : రూ.3-00



భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

3లో..

- చదువు తక్కువ.. ఫీజులు ఎక్కువ
- రకరకాల కొత్త కొత్త పేర్లతో టోకరా
- దుస్తులు ఇతర సామగ్రి తమ వద్దనే కొనాలని ఫోర్స్
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు




# ప్రైవేటు ఫీ.. దోపిడీ ఫుల్..!

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో చదువును వ్యాపారంగా మార్చుకొని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సామాన్య ప్రజలపై విపరీతమైన భారాన్ని మోపుతున్నాయి. టెక్నో టాలెంట్, ఇంటర్నేషనల్ స్కూల్ లలో మిర్యాలగూడ పట్టణంలో దోపిడీకి అడ్డు, అదుపు లేకుండా పోయింది. ఇక్కడ పాఠశాలల యాజమాన్యాలు ఆడిందే ఆట పాడిందే పాటగా శాసనమవుతున్నది . నాలుగేళ్ల ఎల్కేజీ పిల్లలకు రూ.20వేల పైగానే ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక నరకయాతన అనుభవిస్తున్నారు.

అంతేగాకుండా కొన్ని పాఠశాలల్లో టెక్నో టాలెంట్ ఇంటర్నేషనల్ స్కూల్లో బ్యాగులు, రవాణా,పుస్తకాలు, యూనిఫామ్ పేరిట ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు దండుకుంటున్నాయి. దీంతో తల్లిదండ్రులు ఏం చేయలేక అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తున్నారు. ఐదో తరగతి,పదవ తరగతి పిల్లలకైతే కనీసం రూ.50 వేలు నుండి రూ.2 లక్షల వరకు ఫీజును

మిగతా 4వ పేజీలో..



## విలేఖరిపై దాడిని ఖండించిన తూర్పు జర్నలిస్టులు

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన జర్నలిస్టు చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి పై కొంతమంది దుండగులు దాడి చేసిన ఘటనను వరంగల్ తూర్పు ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు బుధవారం తీవ్రంగా ఖండించారు. అవినీతి, అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే పాత్రికేయులపై రాజకీయ పార్టీల ముసుగులో ఉన్న రౌడీల దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై దాడులు నివారించేందుకు ప్రభుత్వ పరంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు నల్ల బ్యాడ్జీలతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎంజీఎం జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్ళి జంక్షన్ లో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి



- ప్రతి ఒక్కరు యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలలో భాగంగా నల్గొండ పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి పంక్షన్ హాల్‌లో మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివిధ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడితే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సంతోషం కొరకు సేవించడం అలవాటుగా పడి డ్రగ్స్ బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే తెలియజేయాలని సూచించారు. నిషేధిత డ్రగ్స్ వాడకం వలన అనేక నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలని పిలుపునిచ్చారు. నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు,ఆర్థిక సమస్యలతో పాటు సమాజంలో గౌరవం లేకుండా పోతుందని అన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు ఏ

మిగతా 4వ పేజీలో..



## జర్నలిస్టుల సమస్యలు సానుకూలంగా పరిష్కరించండి

- చిన్న పత్రికల సమస్యలు తక్షణం పరిష్కరించండి
- కమీషనర్ ప్రియాంకకి టీఎస్ జేయూ వినతి

**వేద న్యూస్, హైదరాబాద్ :**

జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్‌మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ ప్రియాంకను కలసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ

మిగతా 4వ పేజీలో..

## మత్తు పదార్థాల నివారణే లక్ష్యం




- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వేద న్యూస్, వరంగల్ :**

మత్తు పదార్థాల నివారణే లక్ష్యంగా అధికారులు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ తో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించి, మాదక ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, నషా ముక్త్ భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగిస్తే వాటి వల్ల జీవితం ఏ విదంగా నాశనం అవుతుందనే వీడియోలను పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించాలని, ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో తప్పనిసరిగా తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులను సూచించారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా యువతలో చైతన్యం కల్పించాలని అన్నారు.

జిల్లాలోని రైల్వే ,బస్సు స్టాండ్స్ ప్రాంతాల్లో తరచూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారణపై కలెక్టర్ సత్య శారద సమీక్షిస్తూ, వేగ

మిగతా 4వ పేజీలో..

## మాదక ద్రవ్యాల ఉచ్చులో పడొద్దు

**వేద న్యూస్, మడికొండ :**

మడికొండ సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు, స్థానిక కోచ్ ఫ్యాక్టరీ కార్మికులతో కలిసి ఎన్.ఎం.ఆర్ నగర్ నుండి మడికొండ చౌరస్తా వరకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ భారతదేశమంతటా జరుగుతున్న మాదకద్రవ్యాల ప్రభావం, యువత మత్తు పదా ర్థాలకు అలవాటు పడి తమ ఉన్నత జీవితాలను నాశనం చేసుకోవడం, మహిళలపై జరుగుతున్న అరాచకాలు వీటన్నింటిపై ముఖ్యంగా యువతకు, ప్రజ లందరికి అవగాహన కల్పించడం కోసం మాదకద్రవ్యాల వ్యతిరేకత ర్యాలీ, రోడ్ షో నిర్వహించామని సిఐ పుల్యాల కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజ లు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కార్మికులు, పోలీస్ సిబ్బంది, యువత, తదితరులు పాల్గొన్నారు.

- సీఐ పుల్యాల కిషన్



వేద న్యూస్

గురువారం, జూన్ 26, 2025

# నేత్రదానం చేసిన నిగ్గుల మల్లమ్మ కుటుంబ సభ్యులు

**వేద న్యూస్, మడికొండ :**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణం, మడికొండ నివాసి నిగ్గుల మల్లమ్మ 77 సంవత్సరాలు అనారోగ్యం వలన ఈనెల 15వ తేదీన మరణించగా, భర్త మల్లయ్య, కుమారులు వెంకట ప్రసాద్, మురళి దుఃఖంలో ఉండి కూడా సమాజ హితం కోరి నేత్రదానం చేయడానికి అంగీకరించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ నేత్ర వైద్యశాల వరంగల్ సిబ్బంది ద్వారా అదే రోజు కార్నియా సేకరణ నేత్రదానం చేశారు. బుధవారం మడికొండ పద్మశాలి భవన్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ నేత్ర అవయవ, శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించి, శాలువాతో సత్కరించి, అభినందన పత్రం ఇచ్చి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపామన్నారు. ఈ క్రమంలోనే అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడుతూ మరణానంతరం నేత్రదానం చేద్దాం ఇద్దరూ అందులకు చూపునిద్దాం, శరీర దానం చేసి వైద్య విద్యకు తోడ్పాడుదాం, అవయవ దానం చేసి అభాగ్యులకు ప్రాణము పోద్దాంమని, సామాజిక బాధ్యత నెరవేర్చుకుందాం అని అసోసియేషన్ ప్రతినిధులు బంధుమిత్రులకు అవగాహన కల్పించారు. వివరాలకోసం 8790548706, 9490133650 సెల్ నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునిగాల పద్మ,



శ్రీలతారెడ్డి, ఇంజనీర్ రవీందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కొన్ రెడ్డి మల్లారెడ్డి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం

**– బంగారం, నగదు ఎత్తుకెళ్లిన దొంగలు**

**వేద న్యూస్, కాజీపేట :**




కాజీపేట పట్టణం, సోమిడి యాదవ నగర్ లో మంగళవారం రాత్రి 7:30 గంటలకు మేకల రమ ఇంటికి తాళం వేసి డ్యూటీకి వెళ్ళారు. తిరిగి బుధవారం ఉదయం 7:30 గంటలకు వచ్చి చూసేసరికి ఇంటి యొక్క తలుపులు తాళం పగలగొట్టి ఉంది. బీరువాలో ఉన్న ఒక తులం బంగారం, 49 తులాల వెండి, ఒక లక్ష రూపాయల నగదు చోరీకి గురైందని మేకల రమ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కాజీపేట సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.

# పాకిస్థాన్ రహస్య అణ్వస్త్ర ప్రయోగం?

- పాకిస్థాన్ రహస్యంగా ఖండాంతర అణ్వస్త్ర క్షిపణుల తయారీ
- 5,500 కి.మీ. పైగా దూరంలోని లక్ష్యాలను ఛేదించే సత్తా
- చైనా సహకారంతో పాక్ ఆయుధాల అభివృద్ధి యత్నాలు
- అమెరికాలోని నగరాలే లక్ష్యంగా పాక్ క్షిపణులు?
- పాక్‌ను అణ్వస్త్ర ప్రత్యర్థిగా పరిగణిస్తామని యూఎస్ హెచ్చరిక

**వేద న్యూస్, డెస్క్:**



పాకిస్థాన్ రహస్యంగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేస్తున్నట్లు అమెరికా నిఘా సంస్థలు సంచలన విషయాలు వెల్లడించాయి. ఈ క్షిపణులు 5,500 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా ఛేదించగలవని సమాచారం. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' అనంతరం, పాకిస్థాన్ చైనా సహాయంతో తమ ఆయుధ సంపత్తిని గణనీయంగా పెంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు వాషింగ్టన్‌లోని నిఘా వర్గాలు రూపొందించిన ఒక నివేదిక స్పష్టం చేస్తోంది. ఇందులో భాగంగానే, అమెరికాలోని పలు కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోగల సామర్థ్యం ఉన్న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను పాక్ రహస్యంగా తయారు చేస్తోంది. ఈ తరహా ఖండాంతర క్షిపణులను అభివృద్ధి చేయడం లేదా సమకూర్చుకోవాలని పాకిస్థాన్ ప్రయత్నిస్తే, ఆ దేశాన్ని అణ్వాయుధ ప్రత్యర్థిగా గుర్తిస్తామని అమెరికా అధికారులు స్పష్టం చేసినట్లు సదరు నివేదిక పేర్కొంది. తమ దేశానికి ముప్పు కలిగించే అవకాశం ఉన్న లేదా అణ్వాయుధాలు కలిగిన ఏ దేశాన్నైనా అమెరికా తన ప్రత్యర్థిగా ప్రకటిస్తుందని నివేదికలో తెలిపారు. ప్రస్తుతం రష్యా, చైనా, ఉత్తర కొరియాలను అమెరికా తమ శత్రు దేశాలుగా పరిగణిస్తోంది. కొంతకాలంగా పాకిస్థాన్ స్వల్ప, మధ్యశ్రేణి క్షిపణుల అభివృద్ధి పైనే ప్రధానంగా దృష్టి సారించింది. ప్రస్తుతానికి ఆ దేశం వద్ద ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు (ఐసీబీఎం) అందుబాటులో లేవు. 2022లో పాకిస్థాన్ భూమి నుంచి భూమిపైకి ప్రయోగించే మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణి షాహీన్–ని, అలాగే 2023లో మధ్యంతరశ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'ఘౌరీ'ని విజయవంతంగా పరీక్షించింది. ఇదిలా ఉండగా, 'ఆపరేషన్ సింధూర్' కొనసాగుతున్న సమయంలోనే తాము 450 కిలోమీటర్ల పరిధి కలిగిన అబ్దాలి వెపన్ సిస్టమ్ క్షిపణిని (భూమి నుంచి భూమిపైకి ప్రయోగించే క్షిపణి) పరీక్షించినట్లు ఇస్లామాబాద్ ప్రకటించింది. గత ఏడాది పాకిస్థాన్ చేపట్టిన సుదూర లక్ష్యాలను ఛేదించే బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంపై అమెరికా పలు ఆంక్షలు విధించింది. ఈ క్షిపణి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్‌తో పాటు మరో మూడు సంస్థలతో అమెరికన్ కంపెనీలు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించకుండా నిషేధం విధించింది. పాకిస్థాన్ ఇటువంటి క్షిపణులను తయారు చేయడం తమ దేశ భద్రతకు కూడా ముప్పేనని అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది.

# మానవత్వం చాటుకున్న మహేందర్ రెడ్డి

**వేద న్యూస్, మరిపెడ :**



మరోసారి తన మానవత్వం చాటుకుని తనకు సుపరిచితుడైన మృతిని కుటుంబానికి అండగా నిలిచారు. మున్సిపల్ కేంద్రంలో 13వ వార్డుకు చెందిన అక్కినపల్లి రాఘవులు (చాకలి రాఘవులు) గత రెండు రోజులు క్రితం అనారోగ్యానికి గురై మృతి చెందగా ఆయన మృతి పై మహేందర్ రెడ్డి బుధవారం తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. రాఘవులు చిత్రపటం వద్ద పులమాల వేసి నివాళి అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా అర క్వింటా బియ్యం వితరణ చేశారు. బాధిత కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అండగా నిలుస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట రజక సంఘం జిల్లా నాయకులు మాచర్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల నియామక పరీక్ష ఫలితాలు విడుదల చేయాలి

**–తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్**

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇటీవల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకం కోసం నిర్వహించబడిన రేషన్ డీలర్ల పరీక్ష నిర్వహణ నామమాత్రంగానే జరిగిందా అనే అనుమానం ఉందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ వ్యక్తం చేశారు.ప్రభుత్వం డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసి కొంతకాలం గడిచిన తర్వాత నిర్వహించిన పరీక్షా ఫలితాలు తెలపకపోవడం అనుమానం కలుగుతుంది అని వాపోయారు.కొద్దిమందికి మాత్రమే అధికారుల నుంచి రేషన్ షాప్ డీలర్లుగా నియామక అయ్యారని సమాచారం అందినట్లు జరుగుతున్న ప్రచారంలో నిజా నిజాలు తేల్చి, అందరి సమక్షంలో ఫలితాలు విడుదల చేసి నిజమైన అర్హులను రేషన్ డీలర్లుగా నియమించాలని కోరారు.ఇప్పటికే కొందరు రేషన్ డీలర్లు అయ్యుండి కూడా బినామీల పేరుతో మరొక షాపు డీలర్ గా అవకాశం దక్కించుకోవాలని,రాజకీయ నాయకుల అండదండలతో పైరవీలు చేయించుకుంటున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్,సంబంధిత ప్రభుత్వ అధికారులు ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించి నిజమైన అర్హులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, నియోజకవర్గ నాయకులు గునగంటి నాగరాజు,యువజన నాయకులు ఆవుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శుభాంశును సాగనంపి తిరిగొచ్చిన రాకెట్

- రాకెట్ నుంచి విడిపోయి ఐఎస్ఎస్ దిశగా డ్రాగన్ క్యాప్సూల్ ప్రయాణం
- 8 నిమిషాల్లోనే క్షేమంగా తిరిగి భూమిని చేరుకున్న ఫాల్కన్ 9

**వేద న్యూస్, డెస్క్:**



భారత గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను అంతరిక్షంలోకి సాగనంపి ఫాల్కన్ 9 రాకెట్ భూమికి తిరిగి చేరుకుంది. ప్రయోగం మొదలైన 8 నిమిషాల్లోనే డ్రాగన్ క్యాప్సూల్‌ను అంతరిక్షంలో వదిలి తిరిగి వచ్చింది. శుక్లాతో పాటు నలుగురు వ్యోమగాములు ఉన్న డ్రాగన్ క్రూ క్యాప్సూల్ నిర్ణీత సమయానికి ఫాల్కన్ 9 రాకెట్ నుంచి విడిపోయింది. ఆ తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) వైపు తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ క్యాప్సూల్ దాదాపు 28 గంటల పాటు ప్రయాణించి రేపు సాయంత్రం 4 గంటల ప్రాంతంలో భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఐఎస్ఎస్ కు చేరుకుంటుంది. సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్ తో అనుసంధానమవుతుందని స్పేస్ ఎక్స్ శాస్త్రవేత్తలు తెలిపారు.

**- 8 నిమిషాల్లోనే తిరిగి రాక..**

భారత కాలమానం ప్రకారం ఈ రోజు మధ్యాహ్నం 12:01 గంటలకు డ్రాగన్ క్రూ క్యాప్సూల్ తో ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి ఎగిసింది. కెన్నెడీ స్పేస్ సెంటర్ లోని 39ఏ లాంచ్ కాంప్లెక్స్ నుంచి ఈ ప్రయోగం జరిగింది. నింగికెగిరిన ఫాల్కన్ రాకెట్ షెడ్యూల్ ప్రకారం ప్రయాణించింది. డ్రాగన్ క్యాప్సూల్ ను అంతరిక్షంలోకి వదిలి తిరిగి భూమి వైపు ప్రయాణం మొదలుపెట్టింది. ప్రయోగం ప్రారంభించిన తర్వాత 8 నిమిషాలకు రాకెట్ తిరిగి భూమిని చేరుకుంది. స్పేస్‌ఎక్స్ కంపెనీ తయారుచేసిన ఈ ఫాల్కన్ 9 రాకెట్ ప్రపంచంలోనే తొలి ఆర్బిటల్–క్లాస్ పునర్వినియోగ రాకెట్ అని శాస్త్రవేత్తలు తెలిపారు.

# బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్ట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుదాం..!

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**




సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని అబ్బూస్ ఫంక్షన్ హాల్ లో భారత రాజ్యాంగం ఆదివాసుల హక్కులు శాంతి చర్చలు అనే అంశాలపై మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు మండల వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ సదస్సు ముఖ్య అతిగా వచ్చినటువంటి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జై వి చలపతిరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగ వ్యతిరేక శక్తిగా పనిచేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగంలోని ఐదు ఆరవ షెడ్యూల్ ఆదివాసి ప్రాంత ప్రజల హక్కులను కాపాడతాయని వాటిని రద్దు చేయుటకు మోడీ ప్రభుత్వము నూతన అడవి చట్టాన్ని తీసుకువచ్చిందని దీనివల్ల అడవి ప్రాంత ప్రజలు నిరాశ్రులుగా మారబోతున్నారని ఆయన అన్నారు. మోడీ బడా కార్పొరేట్ లు అయిన అంబానీ ఆదానీలకు సీఈఓ పనిచేస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు. ఈరోజు మధ్య భారతంలో మావోయిస్టుల ఆదివాసుల పై జరుగుతున్న హత్యాకాండదీనికి నిదర్శనం అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వము శత్రువు దేశంగా ప్రకటించిన పాకిస్తాన్తో మరియు ఈశాన్య రాష్ట్రాల లో సాయుధ ఉద్యమాలు చేస్తున్న సంస్థలతో చర్చలు జరిపిందని కానీ మావోయిస్టులతో మాత్రం చర్చలు ఉండవని రాయపూర్ లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. మావోయిస్టులతో చర్చలు జరిపితే మధ్యభారతంలో బడాకార్పొరేట్ శక్తుల సామ్రాజ్యవాదుల దోపిడీకి అడ్డుగా మారుతుందని ఆయన తెలిపారు. మధ్య భారతంలో మోడీ ప్రభుత్వం జరుపుతున్న జినో సైడ్ హత్యా కాండను ఆపివేసి మావోయిస్టులతో బే షరతుగా శాంతి చర్చలు జరపాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ సదస్సులో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు గౌని ఐలయ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ ముక్తి సత్యం ఇనాం సంస్థ నాయకులు జుబేర్ సుభాన్ తదితరులు మాట్లాడారు. ఈ సదస్సుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, జిల్లా నాయకులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, బండి కోటేశ్వరరావు, గట్టి కృష్ణ, తిరుపతి, బొమ్మెడ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## తీరప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం. భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. ఉమ్మడి వ్యాయామాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. భారత దేశంలో క్రీ. పూ. 2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్టమొదటి నౌకాతీరం నిర్మించ బడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధాన మంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్ధ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది నిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు.1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లో ఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్– రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికా దళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంత ర్గాముల నుండి టర్పిడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ – ఐ ఎన్ ఎస్ షల్కి. 8 డిసెంబర్ 1967లో భారత నౌకా దళంలో ప్రవేశ పెట్టబడిన తొలి జలాంతర్గామి – ఐ ఎన్ ఎస్ కల్వరి. జలయుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు, భారత నావికా దళానికి ఎంతగానో ఉపకరిస్తుందని భావిస్తున్న ఎలక్ట్రానిక్ టోర్పెడో 'వారుణాస్త్ర' స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ అభివృద్ధి చేసిన జలాంతర్గామి విధ్వంసక టార్పెడో. భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థకు చెందిన నేవల్ సైన్స్ అండ్ టెక్నొలాజికల్ లేబొరేటరీ ఈ హెవీవెయిట్ టార్పెడోను అభివృద్ధి చేసింది. విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికా దళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకా దళంలో సముద్ర గర్భంలో... శత్రు దేశపు సబ్ మెరైన్ ధ్వంసం చేసే టార్పెడో ఇది. ఓడనుండి ప్రయోగించే రకపు వారుణాస్త్రను 2016 జూన్ 26న న భారత నౌకాదళంలో చేర్చుకున్నారు. యుద్ధ నౌక నుంచే ఈ హెవీ వెయిట్ టార్పెడోను సముద్రంలో దాగి ఉన్న శత్రు దేశపు జలాంతర్గామిపై ప్రయోగించవచ్చు. 95 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైంది. ప్రపంచంలో జీపీఎస్ ఆధారంగా దూసుకుపోయే ఏకైక టార్పెడోగా వారుణాస్త్ర వినుతికెక్కింది. ఐ ఎన్ ఎస్ కల్వరి – 14 డిసెంబర్ 2017న, ఖండేరి సెప్టెంబర్ 2019న,అభివృద్ధి సంస్థకు చెందిన నేవల్ సైన్స్ అండ్ టెక్నొలాజికల్ లేబొరేటరీ ఈ హెవీవెయిట్ టార్పెడోను అభివృద్ధి చేసింది. సముద్ర గర్భంలో... శత్రు దేశపు సబ్ మెరైన్ ధ్వంసం చేసే టార్పెడో ఇది. ఓడనుండి ప్రయోగించే రకపు వారుణాస్త్రను 2016 జూన్ 26న న భారత నౌకాదళంలో చేర్చుకున్నారు. యుద్ధ నౌక నుంచే ఈ హెవీ వెయిట్ టార్పెడోను సముద్రంలో దాగి ఉన్న శత్రు దేశపు జలాంతర్గామిపై ప్రయోగించవచ్చు. 95 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైంది. ప్రపంచంలో జీపీఎస్ ఆధారంగా దూసుకుపోయే ఏకైక టార్పెడోగా వారుణాస్త్ర వినుతికెక్కింది. ఐ ఎన్ ఎస్ కల్వరి – 14 డిసెంబర్ 2017న, ఖండేరి సెప్టెంబర్ 2019న, కరంజ్ మార్చి 2021న, వేలా నవంబర్ 2021న, వాగిర్– నవంబర్ 2020లో ప్రారంభించ బడింది. 2023 జనవరి 23న వగీర్ జల ప్రవేశం చేయడంతో, భారత నౌకాదళంలో చేరి, భారతదేశం జలాంతర్గామి నిర్మాణ దేశంగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది.

# భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

## – కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టింది – ఎమర్జెన్సీపై ప్రధాని మోదీ

**వేద న్యూస్, న్యూఢిల్లీ :**

భారత దేశ చరిత్రలోనే చీకటి అధ్యాయంగా మిగిలిపోయిన ఎమర్జెన్సీ విధించి నేటితో 50 ఏళ్లు పూర్తయ్యాయి.. బీజేపీ దేశవ్యాప్తంగా సంవిధాన్ హత్యా దివస్ అభియాన్‌ను నిర్వహిస్తోంది. మరోవైపు దేశంలో ఎమర్జెన్సీ పరిస్థితులపై దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయమన్నారు. ఈరోజును సంవిధాన్ హత్య దివస్‌గా భారత ప్రజలు జరుపుకుంటున్నారని మోదీ చెప్పారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని అరెస్ట్ చేసిందని ఆరోపించారు. అత్యవసర పరిస్థితిని ఏ భారతీయుడు మరచిపోలేరని.. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడినవారికి మా సెల్యూట్ అంటూ ట్వీట్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించేందుకు.. రాజ్యాంగంలోని సూత్రాలను బలోపేతం చేస్తామన్నారు మోదీ.. వికసిత్ భారత్ సాధించేందుకు కృషి చేస్తున్నామన్న ప్రధాని.. పేదలు, అణగారిన వర్గాల కలలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు..



కాంగ్రెస్ పార్టీ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆరోపించారు. భారతదేశంలో జూన్ 25, 1975న అత్యవసర పరిస్థితి విధించారు.. అయితే.. భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయాలలో ఒకటైన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి యాభై సంవత్సరాలు గడిచిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టిన సమయం అది అంటూ పేర్కొన్నారు. మన రాజ్యాంగం స్వరాన్ని ఎలా అణచివేశారో ఏ భారతీయుడు మర్చిపోలేడు.. పార్లమెంటు స్వరాన్ని అణచివేసి, కోర్టులను నియంత్రించడానికి ప్రయత్నాలు జరిగాయి. 42వ సవరణ వారి చర్యలకు ఒక ప్రధాన ఉదాహరణ. పేదలు, అణగారిన వర్గాలు, దళితులను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా పోరాటంలో దృఢంగా నిలిచిన వారందరికీ మేము వందనం చేస్తున్నామని ప్రధానమంత్రి అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని రక్షించడం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను అంకితం చేశారని తెలిపారు.

# భార్యకు కెప్టెన్ శుభాంశు శుక్లా భావోద్వేగ సందేశం

## – భార్యను ఉద్దేశిస్తూ 'అద్భుతమైన భాగస్వామిగా ఉన్నందుకు కామ్నాకు ప్రత్యేక ధన్యవాదాలు. నువ్వు లేకుండా ఇవేవీ సాధ్యం కాలేదు.


**వేద న్యూస్, డెస్క్:**

భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించారు. అంతకుముందుగా ఆయన తన భార్య కామ్నా కోసం ఒక భావోద్వేగపూరిత లేఖ రాశాడు. ప్రస్తుతం అదిప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎట్టకేలకు నిరీక్షణ ఫలించింది! కి వెళ్ళిన మొదటి భారతీయ వ్యోమగామిగా భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. అనేక అవాంతరాల అనంతరం జూన్ 25, 2025న యాక్సియం మిషన్–4 లో భాగంగా భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా, అతని ముగ్గురు సహచరులు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కి విజయవంతంగా చేరుకున్నారు. ఈ మిషన్ భారతదేశ అంతరిక్ష చరిత్రలో ఒక కొత్త మైలురాయిగా నిలిచింది. అయితే,చరిత్ర సృష్టించే ముందు కెప్టెన్ శుభాన్షు శుక్లా తన భార్య కామ్నా కోసం ఒక భావోద్వేగపూరిత లేఖ రాశారు.



ప్రస్తుతం ఆ పోస్ట్ నెట్టింట్లో విపరీతంగా వైరల్ అవుతోంది. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్‌లోని లాంచ్ కాంప్లెక్స్ 39 నుండి యాక్సియంమిషన్–4 (–4) అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కి బయలుదేరింది కెప్టెన్ శుభాంశు శుక్లా బృందం. అంతకుముందే, కెప్టెన శుభాంశు ఇన్‌స్టాగ్రామ్‌లో చేసిన పోస్ట్‌లో ఇలా రాశారు. 'మేము జూన్ 25 తెల్లవారుజామున భూమి నుండి బయలుదేరాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ మిషన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు. విజయవంతంగా ఇంటికి తిరిగి రావాలని కోరుకుంటూ మాపై ప్రేమ చూపుతున్న అందరికీ ధన్యవాదాలు' అని పేర్కొన్నారు. భార్యను ఉద్దేశిస్తూ 'అద్భుతమైన భాగస్వామిగా ఉన్నందుకు కామ్నాకు ప్రత్యేక ధన్యవాదాలు. నువ్వు లేకుండా ఇవేవీ సాధ్యం కాలేదు. కానీ ముఖ్యంగా ఇవేవీ పెద్దగా పట్టించుకోదగ్గ విషయాలు కావు' అని అంటూ వీడ్కోలు పలుకుతున్న చిత్రాన్ని కూడా ఆయన పోస్ట్ చేశారు. అదే సమయంలో, శుభాన్షు తల్లి ఆశా శుక్లా, యాక్సియం మిషన్–4కు ముందు తన కుమారుడికి కోడలు అందించిన మద్దతును ప్రశంసించారు. 'ఇది మనందరికీ గర్వకారణమైన క్షణం. దేశంలోని త్రివేణి నగర్‌కు చెందిన ఒక అబ్బాయి ఇంతటి ఉన్నత స్థాయికి చేరుకోబోతున్నాడని అందరూ సంతోషంగా ఉన్నారు. మా కోడలు లేకుండా ఇది సాధ్యం కాదు. ఈ విజయంలో తను అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించింది' అని ఆమె అన్నారు.

# 224 మందితో ఢిల్లీకి చేరుకున్న మరో విమానం



**వేద న్యూస్, డెస్క్:**




ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్, ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని స్వదేశానికి తీసుకొస్తోంది. పొరుగు దేశాలకు చెందిన పౌరులకు కూడా భారత్ ఆపరేషన్ సింధు ద్వారా సాయం చేస్తోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటికే పలువురు భారతీయులు స్వదేశానికి చేరుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్ నుంచి 224 మంది భారతీయులతో కూడిన భారత వాయుసేనకు చెందిన విమానం ఢిల్లీకి చేరుకుంది. వారికి పాలెం విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి ఇప్పటి వరకూ 818 మందిని కేంద్రం స్వదేశానికి తరలించింది. మరోవైపు ఇరాన్ నుంచి 11వ విమానం ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీలో ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. 282 మంది భారతీయులు క్షేమంగా స్వదేశానికి తిరిగొచ్చారు. 'జూన్25న తెల్లవారుజామున మాషా (ఇరాన్) నుంచి 282 మంది భారతీయులతో ప్రత్యేక విమానం ఢిల్లీకి చేరుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి 2,858 మందిని స్వదేశానికి తీసుకొచ్చాం' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఇందులో పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంకకు చెందిన వారు కూడా ఉన్నారు.

# భారత అంతరిక్ష చరిత్రలో కొత్త మైలురాయి



**వేద న్యూస్, డెస్క్:**

భారతదేశానికి చెందిన వ్యోమగామి శుభాంశు శుక్లా యాక్సియం–4 మిషన్‌లో భాగంగా బుధవారం రోదసిలోకి వెళ్లారు. దాంతో దాదాపు 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి భారత వ్యోమగామిగా ఆయన చరిత్రలో సృష్టించారు. ఈ మిషన్‌కు శుక్లా గ్రూప్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రయోగం సక్సెస్‌పై తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. ఫాల్కన్ 9 రాకెట్‌లో భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త మైలురాయిని నెలకొల్పారని రాష్ట్రపతి అన్నారు. వారి ప్రయాణంపై దేశం మొత్తం సంతోషంగా, గర్వంగా ఉందని వ్యాఖ్యానించారు. 'మీరు, యాక్సియం–4 మిషన్‌లోని ఇతర దేశాల వ్యోమగాములు కలిసి ప్రపంచం అంతా ఒకే కుటుంబమని నిరూపించారు.' అని రాష్ట్రపతి ప్రశంసించారు. నాసా, ఇస్రో మధ్య శాశ్వత భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే ఈ మిషన్ విజయవంతం కావాలని తాను ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ముర్ము చెప్పారు. అక్కడ వ్యోమగాములు చేసే విస్తృత ప్రయోగాలు, శాస్త్రీయ అధ్యయనాలు, అంతరిక్ష యాత్రలకు ముందడుగుగా మారనున్నాయని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ప్రయోగం విజయవంతమైంది. ఫాల్కన్ 9 రాకెట్ సక్సెస్‌ఫుల్‌గా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు వారు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్ నుంచి విడిపోయి భూకక్ష్యలోకి ప్రవేశించింది. 28 గంటల ప్రయాణం తర్వాత అంటే గురువారం సాయంత్రం 4.30 గంటలకు వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానం కానుంది.

# జర్నలిస్టుల సమస్యలు సానుకూలంగా పరిష్కరించండి

మొదటి పేజీ తరువాయి

స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర కోశాధికారి పాపని నాగరాజు, రాష్ట్ర నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, అశోక్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా



ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

# కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ఇతర దేశాలకు కూడా వెళ్ళే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందని తెలియజేశారు. ఎవరైనా గంజాయి డ్రగ్స్ సేవిస్తే ఎన్.డి.పి.ఎస్ చట్టం-1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే,టోల్ ఫ్రీ నెంబర్ 8712670266కు సమాచారం తెలపాలని కోరారు.అనంతరం నేను మాదక ద్రవ్యాల నిరోధకపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,టూ టౌన్ ఎస్సై సైదులు, వివిధ కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, రహదారి భద్రత చర్యలు, డ్రైవర్లకు అవగాహన కల్పించడం, అత్యవసర వైద్య సదుపాయాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నగరంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఫ్యూట్పాత్ లపై ఆక్రమణలను తొలగించాలని, పదునైన మలుపులో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, పోల్స్ ఏర్పాటు చేయాలని, భద్రకాళి జంక్షన్ నుండి ప్రధాన రహదారి నుండి వరంగల్ చౌరస్తా జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ జరిగిందని, విద్యుత్ స్తంభాలు వెంటనే మార్చాలని జిడబ్ల్యూ ఎంసీ, ఎన్ పిడిసిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే గుర్తించిన 33 ప్రాంతాల (బ్లాక్ స్పాట్లు) సరిచేయడానికి మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి ఈఈను ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధునాతన సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు. వాహనాలకు, రహదారులకు క్రమం తప్పకుండా భద్రతా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు రోడ్ల పైన చిన్న చిన్న గుంతలను పూడ్చి , హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని , హైవేలలో స్పీడ్ కంట్రోల్ సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని, హైవేలలో రోడ్లకు ఇరువైపుల బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో జిల్లాలో మరణించిన 24 మంది కుటుంబాలకు భీమా అందేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణాపై పెట్రోలింగ్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ లో భాగంగా మాదకద్రవ్యాల నివారణకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లు, కరపత్రా లను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి ట్రాఫిక్ ప్రభాకర్, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డీఈఓ జ్ఞానేశ్వర్, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డిఓ లు సత్యపాల్ రెడ్డి,ఉమారాణి, ఏసీపీ లు సంబంధిత శాఖల అధికారులు, ఇన్సూరెన్స్ కంపని ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐబిఎస్ఎస్ అధ్యక్షుడిగా

# నాగు నాయక్ ఎన్నిక

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి**

ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం( ఏఐబిఎస్ఎస్) మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామానికి చెందిన కొర్ర నాగు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు నియామక పత్రాన్ని బుధవారం హైదరాబాద్ లో రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ సపావత్ రాములు నాయక్,జిల్లా అధ్యక్షులు ఆంగోతు ప్రవీణ్ నాయక్ లు అందజేశారు.ఈ సందర్భంగా నాగు నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 40వేల గిరిజన జనాభా వున్నదని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు.గిరిజనుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండాలని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగు నాయక్ ఎన్నిక పట్ల మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,గోపి నాయక్,మక్ల నాయక్,నెహ్రూ నాయక్, సైదానాయక్,జాప్లు నాయక్ లు శుభాకాంక్షలు తెలిపారు.

# భారత్‌తో చర్చలకు సిద్ధం

**వేద న్యూస్, డెస్క్:**

ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేంత వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం చర్చల అంశాన్ని పదేపదే లేవనెత్తుతోంది. ఇరు దేశాల మధ్య పరిష్కారం కాని వివాదాలపై అర్థవంతమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మరోసారి ప్రకటించారు. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)తో ఇటీవల జరిపిన టెలిఫోన్ సంభాషణలో షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు రేడియో పాకిస్థాన్ తెలిపింది. జమ్ముకశ్మీర్ సమస్య, ఉగ్రవాదం, వాణిజ్య సంబంధాలు, జలాల పంపిణీ వంటి కీలక అంశాలపై చర్చించడానికి పాకిస్థాన్ సుముఖంగా ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపింది. గతంలో పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన అనంతరం, భారత సైన్యం పాకిస్థాన్‌పై సైనిక చర్య చేపట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నించింది. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, ఇరాన్, అజర్‌బైజాన్ వంటి దేశాలను సంప్రదించింది.

# "ప్రైవేటు" ఫీ.. దోపిడీ ఫుల్!

మొదటి పేజీ తరువాయి

దండుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. పట్టణంలో మధ్యతరగతి కుటుంబాలు సైతం కార్పొరేట్ పాఠశాలలో మొగ్గు చూపడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. పట్టణంలోని కొన్ని పాఠశాలలు పుస్తకాలు, యూనిఫామ్ తమ పాఠశాలలోనే కొనాలని బలవంతం చేస్తున్నారని హుకుం సైతం జారీ చేస్తున్నారు. పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు 82 ఉండగా, ఇంత దోపిడి జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో.. ఆయా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లల తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

ఈ నెల 12 నుండి పాఠశాలలు ప్రారంభమయ్యాయి. కాగా పాఠశాలల యాజమాన్యాలు ఏజెంట్లను పెట్టి మరీ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను బలవంతం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై




తగు చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.


# డిజిటల్ యుగంలో అమానవీయ చిత్రహింసలు

**వేద న్యూస్, డెస్క్:**

చిటికెడు రుణం కోసం వెట్టిచాకిరీ దురాచారాలు, బాల కార్మికుల శ్రమను దోచే సంపన్న కుసంస్కారులు, ఆలి నోట్‌లో గుడ్డలు కుక్కి చిత్రహింసలు చేస్తున్న మనసులేని భర్తలు, దినదినం అమానవీయ చిత్రహింసలకు గురవుతున్న అభాగ్యులు ఎందరో నిశ్శబ్దంగా రోధిస్తున్నారు, ఓదార్పుకి ఆమెడ దూరం అవుతున్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, సంక్షోభాలు, తీవ్ర విపత్తుల నడుమ మిలియన్ల కొద్ది ప్రజలు ఇప్పుడు కూడా చిత్రహింసలను అనుభవించడం కొనసాగుతున్న వేళ ప్రపంచ దేశాలు ప్రతి ఏట 26 జూన్‌న "ఐరాస అంతర్జాతీయ చిత్రహింస బాధితుల మద్దతు దినం (యూఎన్ ఇంటర్నేషనల్ డే ఇన్ సపోర్ట్ ఆఫ్ విక్టిమ్స్ టార్చర్)" పాటించడం ఆనవాయితీగా మారింది. సరైన కారణం లేకుండా అమానవీయంగా, ఉద్దేశ పూర్వకంగా హింసించడం లేదా బాధ పెట్టడాన్ని 'టార్చర్' లేదా 'చిత్రహింస'గా నిర్వచిస్తారు. చిత్రహింస పెట్టడం నేరమని, మానవ హక్కులను హరించడం అమానవీయమని, చిత్రహింసలు బాధితుల కనీస జీవించే హక్కులను కాలరాస్తున్నారని, వ్యక్తిత్వ హననం జరుగుతున్నదని తెలుసుకోవాలి. నేడు కనీసం వందకు పైగా సాయుధ పోరాటాలు జరుగుతున్నాయని, ఆయా ప్రాంతాల్లో అన్ని వయస్సుల ప్రజలు చిత్రహింసలకు గురవుతున్నారని అర్థం అవుతున్నది. ఐరాస ఏర్పాటు చేసిన 'చిత్రహింస బాధితుల స్వచ్ఛంద నిధి' ద్వారా ప్రతి ఏట కనీసం 50,000 మంది బాధితులకు న్యాయ, మానవీయ, మానసిక, వైద్య అవసరాలకు చేయూత ఇవ్వడం కొనసాగుతున్నది. స్వేచ్ఛకు దూరంగా నిర్బంధాల వలలో చిక్కుకున్న వారు, పిల్లలు-కౌమార యువత, శరణార్థులు, వలసదారులు, ఆదివాసీ జాతులు, లౌంగిక - లింగ ఆధార హింస బాధితులు లాంటి మిలియన్ల అభాగ్యులు నేడు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా అల్పాదాయ దేశాల్లో చిత్రహింసలు కొనసాగుతున్నాయి. చిత్రహింస బాధితులు అధికంగా శ్రీలంక, ఇరాన్, ఇరాక్, అఫ్ఘానిస్థాన్, కాంగో, సూడాన్, ఇథియోపియా, టర్కీ, సిరియా లాంటి దేశాల్లో ఉన్నట్లు వివరాలు స్పష్టం చేస్తున్నాయి. ఇటువంటి అభాగ్య చిత్రహింస బాధితులకు మద్దతుగా ప్రజల్లో అవగాహన పెంచడం,



పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం, వారికి మానవ హక్కులు కల్పించడం, సామాజిక మాధ్యమాల వేదికగా బాధితుల పక్షాన గళాలు విప్పడం, బాధితుల పరిరక్షణ చట్టాలకు పదును పెట్టడం, బాధితుల జీవిత గాథలను వినిడం లాంటివి ఐరాస అంతర్జాతీయ చిత్రహింస బాధితుల మద్దతు దినం వేదికగా జరగాలి. చిత్రహింస బాధితులు దీర్ఘకాలిక మానసిక సమస్యలు, ఆందోళనలు, నిరాశలు, ఒత్తిడులు, నొప్పులు, తలనొప్పి, శ్వాస ఇబ్బందులు లాంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని గమనించాలి. ప్రతి ఒక్కరు కనీస గౌరవాన్ని, మర్యాదను పొందడానికి అర్హులని తెలుసుకోవాలి. ఇలాంటి చిత్రహింస బాధితులకు మద్దతుగా నిలుస్తూ, అవసర చేయూతను అందిస్తూ, స్వేచ్ఛను బహుకరిస్తూ, మానవీయతను బతికిస్తూ వారి జీవితాల్లో సానుకూల మార్పులకు కారణం కావాలి. ఇలాంటి చిత్రహింసలు జరగకుండా చూసుకోవడం, బాధితులకు అండగా నిలవడం మన కనీస కర్తవ్యమని తెలుసుకుందాం, చిత్రహింసలు లేని పౌర సమాజాన్ని నిర్మించుకుందాం.





Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073